# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY AND SCIENCE

(UGC – AUTONOMOUS)

## Report on :

## NCC DAY

The 74rd NCC on Sunday at MITS Engineering College. The day was richly organized the chief guest of the function was the College Principle Dr.C.Yuvraj said National on June 15,1948.The day was established by the Cadet Corps Act. I want everyone to agree to I'm training and move forward with friendship. SiddaRamiReddy and Mahesh, Heamanth. He said to be like an oceanic. Essay conducted in college, winners of the painting competitions, presented principal prizes to the reports. The event was attended by Manju Vikram and NCC Cadets.

# ఘనంగా ఎన్‌సీసీ దినోత్సవం

**మదనపల్లె విద్య, న్యూస్‌టుడే:** క్రమశిక్షణకు మారుపేరు ఎన్‌సీసీ అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెడ్డెన్నశెట్టి అన్నారు. ఆదివారం 74వ ఎన్‌సీసీ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఎన్‌సీసీ విద్యార్థులు కవాతు నిర్వహించారు. ఇందులో భాగంగా ముఖ్య అతిథులు ఎన్‌సీసీ విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు అన్వర్‌బాషా, గిరిధర్‌నాయక్, రేవతి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రాంమూర్తి, ఎన్‌సీసీ విద్యార్థుల పాల్గొన్నారు. హోప్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఏఆర్ సురేష్, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఎన్‌సీసీ అధికారి చంద్రశేఖర్, ఎ.మోహన్, ఉపాధ్యాయులు నీలకంఠరెడ్డి, సరళకుమారి, వెరోనికమ్మలు పాల్గొని ఎన్‌సీసీ గురించి విద్యార్థులకు వివరించారు.



ఎన్‌సీసీ విద్యార్థులతో ఉపాధ్యాయులు

**అంగళ్లు:** ఎన్‌సీసీతోనే విద్యార్థులకు క్రమశిక్షణ అలవడుతుందని మిట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. ఎన్‌సీసీ దినోత్సవాన్ని కళాశాల ఆవరణలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఎన్‌సీసీలో చేరి భవిష్యత్తుకు మార్గం సుగమం చేసుకోవాలని సూచించారు. ప్రతి క్యాడెట్ ఐక్యత, క్రమశిక్షణతో మెలగాలని, సేవా దృక్పథంతో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల వైద్యులు డాక్టర్ చెన్నయ్య ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ దామోదరన్, మంజు విక్రమ్, ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.



వందన సమర్పణ చేస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్